www.jananinadam.com
RNI NO.TELTEL /12314

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
Follow :

Simultaneously published from Asifabad & Hyderabad.
ఎడిటర్ జాధవ్ రోహిదాస్
సంపుటి : 1 సంచిక:154
మంగళవారం 19-11- 2024
పేజీలు: 5
వెల:రూ.3.00

విలెకర్లు కావలెను
జననినాదం
ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక
సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్ 9550100197 9490111460



## మణిపూర్ లో మళ్లీ అల్లర్లు

ఇంపాల్, నవంబర్ 18, : మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మధ్య కిడ్నాప్ అయిన వ్యక్తులు విగత జీవులుగా కనిపించడం తో అక్కడ పరిస్థితి మరోసారి గతి తప్పింది. ఇది మరింతగా వ్యాప్తి చెందకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. శనివా రం సాయంత్రం నుంచి పరిస్థితి సీరియస్‌గా ఉండే జిల్లాల్లో ఇంటర్‌నెట్‌లు నిలిపేశారు. మణిపూర్‌లో నిరసనల దృష్ట్యా శనివారం సాయంత్రం 5 గంటల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏడు జిల్లాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలు నిలిపేసింది.

2వ



## మోదీ కోవర్ట్ ల అడ్డాగా మహారాష్ట్ర

-ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి
అర్దిక రాజధానిని విద్రోహులు అడ్డగా మార్చింది అయనే
11 ఏళ్ల మోదీ పాలనలో ఒక్కసక్సెస్ స్టోరీ కూడా లేదు
పుణే ఏన్నికల ప్రచారంంలో మోడీపై రేవంత్ రెడ్డి గరం గరం

2వ పేజీలో...

హైదరాబాద్, :పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రవెూడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని ఎద్దేవా చేశారు . ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయని.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు.మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో నేడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారుమోడీకి పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని వెూదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు.



## ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

జనాల కంటే మీకు ఫార్మా కంపెనీలే ముఖ్యమా..?
పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన
బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నాయకులు
డీకే అరుణ, ఈటల రాజేందర్

హైదరాబాద్, నవంబర్ 18 : ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు.

## ఏం చర్యలు తీసుకున్నారంటూ సర్కారుపై ప్రశ్నల వర్షం..

ఢిల్లీ : ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో 12వ తరగతి వరకు అన్ని పాఠశాలలను మూసివేయాలని ఆదేశించింది.



2వ పేజీలో...

## ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..!



## సొంత నియోజకవర్గంలోనే.. భూములు లాక్కున్నాడంటే సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది

రైతుల జీవనాధారాన్ని గుంజుకుంటే ఏలా బతుకుతారు?
మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

హైదరాబాద్, నవంబర్ 18 : సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబూతునే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటా మంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. మళ్లీ ఏం చేస్తారోనని ఇప్పటికీ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధర్మ పోరాటానికి అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారని సత్యవతి రాథోడ్ తెలిపారు.

2వ పేజీలో...



## జిల్లాల పర్యటనలకు సీఎం ప్లాన్

కరీంనగర్ నవంబర్ 18,: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. ఏడాది కాలం లో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించును న్నారు .నేటి 19వ తేది నుంచి వచ్చే నెల 9వ తారీఖు వరకు పలు జిల్లాల్లో పర్యటించేలా షెడ్యూల్ ఖరారు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి డిసెంబర్ 7 వరకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్నారు. మంత్రివర్గ సభ్యులతో పాటు సీఎం ఉన్న తాధికారులతో కలిసి పర్యటిం చాలని నిర్ణయించారు. 19న వరంగల్ నుంచి ప్రారంభమ య్యే సీఎం జిల్లాల టూర్ డిసెంబర్ 9 వరకు సాగనుం ది. 19న వరంగల్ లో మహిళ సదస్సు పేరుతో సీఎంతోపాటు మంత్రులందరు పర్యటిస్తారు. ఆ మరుసటి రోజు 20న రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఎం పర్య టిస్తారు. సిరిసిల్లలో ఎస్పీ కార్యాలయం ప్రారంభించడం తో వేములవాడ రాజన్నను దర్శించుకుని ఆలయ అభివృద్ధి తోపాటు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేస్తారు.



## పవన్ సభలకు పోటెత్తిన జనం

ముంబై, నవంబర్ 18,: జనసేన అధినేత పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో రెండు రోజుల ప్రచారానికి వెళ్లారు. తొలి రోజు మూడు సభల్లో ప్రసంగించారు. తెలుగు మూలాలున్న ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ ప్రచారం ప్లాన్ చేశారు. ఆయా జిల్లాలకు ఎన్నికల ఇంచార్జులుగా తెలుగు రాష్ట్రాల నేతలనే నియమించారు. గత నెల రోజులుగా వారు అక్కడ పని చేసుకుంటు న్నారు. నాందేడ్ కు విష్ణువర్ధన్ రెడ్డి.. మరత్వా డాకు మధుకర్ ఇంచార్జులుగా వ్యవహరిస్తు న్నారు. వీరు ఇంచార్జులుగా ఉన్న చోటనే పవన్ ప్రచారం చేస్తున్నారు.ప్రచారానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు ఏపీ బీజేపీ నేతలే స్వాగతం పలికారు. ఆయన ప్రసంగాలు కొద్దిగా మరాఠీతో పాటు తెలుగులోనే సాగాయి.

2వ పేజీలో...

# జననినాదం

మంగళవారం

19-11-2024

2


# మోదీ కోవర్ట్ ల అడ్డాగా మహారాష్ట్ర



మొదటిపేజీ తరువాయి...

చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రూ. 12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇది ఎన్నిక కాదు.. ఇదో యుద్ధం.. గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలన్నారు. ఇక మోదీ పాలనలో 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. %ూ% ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారన్నారు. అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.
తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం అవసరమైతే వారి విమాన ఖర్చులు తామే భరిస్తామన్నారు. తెలంగాణాలో తాను అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశామన్నారు %ూ% ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు.. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా తాను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించామన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నామని, %ూ% 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో తాము రూ.10 లక్షలకు పెంచాం%ూ%పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. తమ గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలని అన్నారు .,.. మోదీ వి భారతీయ జుటా పార్టీ గ్యారంటీలని ఎత్తి చూపారు.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు.మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్నఅన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవితెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

# మణిపూర్ లో మళ్లీ అల్లర్లు

మొదటిపేజీ తరువాయి...

ఈ రూల్స్ రెండు రోజుల పాటు అమల్లో ఉంటుందని తెలిపింది. గత వారం జిరిబామ్‌లో ఇద్దరు పిల్లలు సహా ముగ్గురు వ్యక్తులు తప్పిపోయారు. వారి మృతదేహాలు కనిపించాయి. దీంతో వారి వర్గీయులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. నిరసనలు చేపడుతున్నారు. వివిధ జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. ముగ్గురు మణిపూర్ మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపై దాడికి యత్నించారు. మణిపూర్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బిష్ణుపూర్, తౌబాల్, ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, కక్చింగ్, చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పిలో ఇంటర్నెట్ సేవలు నిలిపేసింది. "ప్రస్తుతం ఆందోళనలతో ఉద్రిక్తంగా ఉన్న ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కక్చింగ్, చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పి జిల్లాల పరిధిలో వాయిలు, బ్రాడ్‌బ్యాండ్ సేవలతో సహా ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలు తాత్కాలికంగా నిపిసేం. 16-11-2024 సాయంత్రం 5:15 నుంచి ఈ ఆంక్షలు అమలులోకి వచ్చాయి. లీజు లైన్‌లు, ప్రభుత్వ కార్యాలయాలకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చాం " అని ఆదేశాల్లో ఉంది. అంతే కాకుండా శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పిన ప్రాంతాల్లో పలు ప్రాంతాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. పరిస్థితి మరింత దారుణంగా ఇంఫాల్ లోయలో నిరవధిక కర్ఫ్యూ స్ట్రిక్ట్‌గా అమలు చేస్తున్నారు. ఇంఫాల్ లోయలోని ఇంఫాల్ ఈస్ట్, వెస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, కక్చింగ్ జిల్లాల్లో కూడా నిరవధిక కాలం పాటు కర్ఫ్యూ అమలులో ఉంది. వివిధ ప్రాంతాల్లో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ వాడారు. ఇంఫాల్‌లోని వివిధ ప్రాంతాలలో వారిని చెదరగొట్టడానికి టియర్ గ్యాస్ షెల్‌లు ప్రయోగించారు. అప్పటి ప్రజాప్రతినిధుల ఇళ్లపైకి నిరసనకారులు



దూసుకెళ్లారు. అక్కడ కొందరు విధ్వంసం సృష్టిస్తే మరికొందరు చేతికి దొరికిన వస్తువులు ఎత్తుకెళ్లారు. కొన్నింటినికి నిప్పుపెట్టారు. ఇంఫాల్ వెస్ట్‌లో ఉండే ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సపమ్ రంజన్ లాంఫెల్ సనకీతెల్ నివాసంపై ఓ టీం దాడి చేసింది. ఆయనతో మాట్లాడింది. ఆందోళనకారులతో మాట్లాడిన ఆయన.. ముగ్గురి హత్యకు సంబంధించిన అంశాలు క్యాబినెట్ సమావేశంలో చర్చిస్తామని వారికి మాట ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వం విఫలమైతే రాజీనామా చేస్తానని హామీ ఇచ్చారు. తూర్పు జిల్లాలోని ఖురాయ్ ప్రాంతంలోని ఉన్న మరో మంత్రి ఎల్ సుసీంద్రో సింగ్ నివాసాన్ని కూడా ఆందోళనకారులు ముట్టడించారు. సుసీంద్రో సింగ్ నివాసంపై దాడికి యత్నించారు. ముందే పసిగట్టిన పోలీసులు వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఇంఫాల్ వెస్ట్‌లోని సగోల్‌బంద్ ప్రాంతంలో ఉన్న బీజేపీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఇమో సింగ్ నివాసంపై ఆందోళనకారులు దాడి చేశారు. ఇంటి ఎదుట బైఠాయించి 24 గంటల్లో నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన స్పందించకపోవడంతో ఆగ్రహంతో బిజెపి ఎమ్మెల్యే ఇంటిని ధ్వంసం చేశారు. ఆస్తులకు నిప్పు పెట్టారు.

# జిల్లాల పర్యటనలకు సీఎం ప్లాన్

మొదటిపేజీ తరువాయి...

సిరిసిల్ల నేత కార్మికులకు బాసటగా నిలిచేలా 50 కోట్లతో యార్న్ డిపోకు భూమిపూజ చేయనున్నారు. రాజన్న జాతర గ్రౌండ్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించి అధికారులతో సమీక్షించారు.జిల్లాల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 25న కరీంనగర్ లో పర్యటించి యువజన సదస్సులో పాల్గొననున్నారు. అందుకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల లేదా అంబేద్కర్ స్టేడియంలో యువజన సదస్సు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రెండు ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రెండు మూడు రోజుల్లో సభా స్థలం ఖరారు కానుంది. ఈనెలాఖరున మహబూబ్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతు సదస్సు నిర్వహించనున్నారు. ఆ తర్వాత డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ కేంద్రంగా కార్నివాల్ గా మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల అధికారులతో సీఎం టూర్ ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించి సభా ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించేందుకు సిఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనతో పాటు రాష్ట్ర స్థాయి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ చేపట్టిన పథకాలు, ప్రజలకు చేసిన మేలు, సాధించిన విజయాలు, ప్రజలకు పంచిన నిధులు ఇలా ప్రతి అంశంపై ఈ సభలో మాట్లాడతారు. విజయోత్సవ సభల్లోనే కొన్ని పథకాలను కూడా ప్రభుత్వం ప్రారంభించబోతోందని తెలుస్తోంది. హన్మకొండ వేదికగా జరిగే సభలో 22 జిల్లాల ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమానంగా నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందరి ప్రశంసలు అందుకుంటుందన్నారు అటవీశాఖ మంత్రి కొండా సురేఖ. 19న జరిగే మీటింగ్‌కు భారీగా జనం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటురన్నారని దానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు దిశగా వెళ్తోందని అన్నారు. ముఖ్యంగా మహిళలపై ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్టు వెల్లడించారు. అందుకే ఇందిరమ్మ జయంతి రోజున వరంగల్‌లో సభ పెడుతున్నామని తెలిపారు.

# అసెంబ్లీలో ఒక గంట సమయం ఇస్తేనే జగన్ వస్తారు

## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



అమరావతి, : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ ఉందని, రోజుకు ఒక గంట జగన్‌కు మాట్లాడేందుకు సమయం ఇస్తే ఆయనే సభకు వస్తారని, లేని పక్షంలో అతను రారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అసెంబ్లీ వద్ద మీడియాతో ఆయన చిట్ చాట్‌గా మాట్లాడారు. 2017లో ఆయన పాదయాత్రకు వెళ్ళే సమయంలో బాధ్యతలు బుగ్గనకు గానీ ఇంకెవరికైనా అప్పగించి వెళ్ళాలి.. కానీ జగన్ అలా చేయలేదు... ఎందుకంటే ఆయన మినహా మిగతావారెవరూ మాట్లాడటం అతనికి ఇష్టం ఉండదని అన్నారు. అందుకనే జగన్ అసెంబ్లీకు రావడంలేదని... ఎవరిని రానివ్వడం లేదని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మైక్ ఆయన ఒక్కడికే ఉండాలి... ఇంకెవరు మాట్లాడకూడదని ఆయన అనుకుంటారన్నారు. అందుకనే జగన్‌కు స్పీకర్ గంట సమయం మాట్లాడటానికి ఇస్తానంటే మంగళవారం అసెంబ్లీకు వస్తారన్నారు. జగన్‌ను చూసి చాలా రోజులు అవుతుంది.. కానీ ఆయన మాత్రం అసెంబ్లీకి రావడం లేదని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. దీనికి పరిష్కారం ఏంటంటే.. రోజుకు జగన్‌కు గంట మాట్లాడేందుకు సమయం ఇస్తే వస్తారన్నారు. ఇంకొ విషయం ఏంటంటే.. ఆయన ఏం మాట్లాడినా అడ్డం రాకూడదని.. ఇది జగన్ ఫిలాసఫీ అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ ఎప్పుడు సమస్యల కోసం పోరాడలేదని.. ఆయన మైక్ కోసమే మమ్ములను పోరాడమని చెప్పేవారని ఎమ్మెల్యే కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. కాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. అసైన్డ్ భూములు పేదల నుండి దోచేయడానికి ఎంతో ప్రయత్నం చేశారని, అసైన్డ్ భూమలు రూ. 5, రూ. 10 లక్షలకు తీసుకొని రూ. 40 , 45 లక్షలకు అమ్ముకున్నారన్నారు. పేదలు ఇవ్వనని ఎదురుతిరిగితే వారి భూములను రెడ్ మార్కులో పెట్టేశారని ఆరోపించారు.మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. నిరుపయోగంగా ఉన్న భూమలును పేదలకు అసైన్డ్ చేసిందని, గత ప్రభుత్వం ఎన్నికలకు ఆరు నెలల ముందు నిషిద్ధ 22 ఏ నుండి 9 లక్షలకు పైచిలుకు తొలగించాలని చూసారన్నారు. 1977చట్టానికి సవరణ చేసి ఇప్పుడు చట్టాన్ని తెచ్చారని, 20 ఏళ్లు పూర్తి అయిన అసైన్డ్ భూములకు 10 ఏళ్ళ ఇంటి స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పించారన్నారు. ఈ విషయం ముందుగానే తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాబందులు అక్కడికి వెళ్లి వారివద్దనుండి లాక్కున్నారని ఆరోపించారు. వారు ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. దీనిలో 25 వేల రిజిస్ట్రేషన్లు జరిగితే దానిలో 8 వేల రిజిస్ట్రేషన్లు అక్రమంగా చేసినట్టు సమాచారమన్నారు. 9 లక్షలు పైచిలుకు ఎసైన్డ భూమల్లో 40 శాతం ఇలా అక్రమంగా జరిగినట్టు తెలుస్తోందన్నారు. ఎసైన్ మెంట్ దారులను బెదిరించి లాక్కోవడంతో పాటు కొర్రీలు లేకుండా రిజిస్ట్రేషన్‌ల శాఖ నుండి ఆదేశాలు ఇప్పించుకున్నారని ఆరోపించా రు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామసభలు పెట్టి అభ్యంతరాలపై చర్చిస్తున్నామన్నారు. దోచుకున్న భూముల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. తప్పుచేసిన అధికారులకు కూడా ఈ వ్యవహారంలో పనిష్మెంట్ ఉంటుందని మంత్రి అనగాని హెచ్చరించారు. ప్రశ్నోత్తర సమయం కొనసాగుతోంది.

## ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

మొదటిపేజీ తరువాయి...

బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

# ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..!

మొదటిపేజీ తరువాయి...

కాలుష్యం నియంత్రణకు ఎన్‌సీఆర్‌లోని రాష్ట్రాలు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు ఏం చేశారంటూ సర్వోన్నత న్యాయస్థానం ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ అమలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. యాక్షన్ ప్లాన్ కింద కాలుష్య నియంత్రణ చర్యలను అమలు చేయడానికి కొంత తక్షణ అవసరమని ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌కు సుప్రీంకోర్టు చెప్పింది. నాల్గో విడత ఎలాంటి ఆదేశాలు అడగకుండా తొలగించొద్దని కఠినమైన ఆదేశాలు ఇచ్చింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-4ని తప్పనిసరిగా అమలు చేయాలని ఎన్‌సీఆర్ రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆంక్షలను పర్యవేక్షించేందుకు తక్షణమే టీమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పింది. జీఆర్‌పీలో పేర్కొన్న చర్యలపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తదుపరి విచారణ వరకు నివారణ చర్యలను కోర్టుకు సమర్పించాలని చెప్పింది. నిబంధనలు ఉల్లంఘనలపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని ఆదేశించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 450 కంటే తక్కువకు పడిపోయినప్పటికీ.. కోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యాక్షన్ ప్లాన్ అమలు కొనసాగుతుందని స్పష్టం చేసింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం ఇందుకు సమ్మతి తెలుపుతూ నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది. కాలుష్యం లేని వాతావరణంలో జీవించడం ప్రజల హక్కు అని.. ఈ మేరకు పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చేం దుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే, పిటిషన్ తరఫు న్యాయవాది విద్యార్థుల తరగతులపై కోర్టు దృష్టికి తీసుకువెళ్లగా.. 12 తరగతి వరకు తరగతులను నిలిపివేయాలని చెప్పింది.

## సొంత నియోజకవర్గంలోనే భూములు లాక్కున్నాడంటే సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది

మొదటిపేజీ తరువాయి...

బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడని మండిపడ్డారు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చామని తెలిపారు. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించామని స్పష్టం చేశారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తామని వెల్లడించారు. న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు.. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘట నను వివరిస్తాని తెలిపారు. కొద్ది రోజులుగా బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని అన్నారు. లగచర్ల బాధితులం దరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉ ంటామని తెలిపారు. తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని మాలోతు కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమల, : కార్తిక మాసం సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఏడుకొండల వాడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో మూడు కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 71,441 మంది భక్తులు దర్శించుకోగా 23,595 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు స్వామివారికి సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.87 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# పవన్ సభలకు పోటెత్తిన జనం

మొదటిపేజీ తరువాయి...

పవన్ ప్రసంగాలకు అక్కడి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.పవన్ కల్యాణ్ సినిమాలు మరాఠీభాషలోనూ డబ్ అవుతాయి. తెలుగు మూలాలున్న ఓటర్లు ఉండటంతో సహజంగానే పవన్ కల్యాణ్ కు ఎక్కువ క్రేజ్ ఉంది. బహిరంగసభలకు జనం పోటెత్తారు. పవన్ సభలను సక్సెస్ చేసేందుకు.. బీజేపీ అగ్రనేతల సభలకు దీటుగా జన సమీకరణ చేశారు. పవన్ కల్యాణ్ ప్రసంగం వారిలో జోష్ నింపింది. మహారాష్ట్ర ప్రజలను తాను ఓటు అడగడానికి రాలేదని వారికి గౌరవం ఇవ్వడానికి వచ్చానని చెప్పి ఆకట్టుకున్నారు. మహారాష్ట్రలో ఉన్న జాతీయవాదానికి అనుగుణంగా పవన్ కల్యాణ్ ప్రసంగాలు సాగాయి. పవన్ కల్యాణ్ మరో రోజు కూడా మహారాష్ట్రలో ప్రచారం చేస్తారు. పవన్ కల్యాణ్‌కు స్టార్ గా ఉన్న ఆదరణతో పాటు ఆయన సనాతన ధర్మం కోసం ఇటీవల చేసిన ఉద్యమానికి కూడా పెద్ద ఎత్తున ప్రచారం కూడా లభించింది. మహారాష్ట్రలో పోలింగ్ ఇరవయ్యో తేదీన జరగనుంది.

జననినాదం

## జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





జననినాదం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్వెంకటేష్దోత్రే అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవనాలు సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసిహాజరై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివఅద్ధి పనులు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీ పథకాలైన మహాలక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు, గఅహ జ్యోతి, చేయూత పింఛన్లు, రైతు రుణమాఫీ, ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలపై ఈనెల19వ తేదీ నుండి డిసెంబర్ 7వతేదీవరకు తెలంగాణసాంస్కఅతికసారధి కళాకారులతో సాంస్కఅతిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి మండలకేంద్రంతో పాటు ఆ మండలంలోని2గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామస్థాయిలో అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ నెల 23నజిల్లా కేంద్రంలో 80 మంది కళాకారులతో కూడిన సాంస్కఅతిక బఅందంతో నిర్వహించే సాంస్కఅతిక కార్యక్రమాల కొరకు అనువైన ప్రదేశాన్ని గుర్తించి, పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాఅధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

## జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష ముగింపు

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



జననినాదం.ఆసిఫాబాద్జిల్లాప్రతినిధి:జిల్లాలో ఈ నెల17,18తేదీలలో నిర్వహించిన గ్రూప్-3పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసిందనిజిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోనిమాతఅశ్రీడిగ్రీకళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూగ్రూప్ 3పరీక్షలుజిల్లాలోప్రశాంతవాతావరణంలోసజావుగానిర్వహించడంజరిగి ఒదనితెలిపారు.పరీక్షలనిర్వహణలోభాగంగాఅభ్యర్థులకు ఎలాంటిఅసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని,18పరీక్ష కేంద్రాలనుఏర్పాటుచేయడంజరిగిందనితెలిపారు.ముఖ్య పర్యవేక్షకులు,శాఖఅధికారులసమన్వయంతో పరీక్షలుప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షలు పూర్తి అయినందునఓ.ఎం.ఆర్.జవాబుపత్రాలనుబందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్కుతరలించడం జరిగిందని తెలిపారు.జిల్లాలోజరిగిన గ్రూప్-3పరీక్షలు సజావుగాముగిసాయనిపరీక్ష నోడల్ అధికారి, జిల్లా అదనపుకలెక్టర్(స్థానికసంస్థలు)దీపక్తివారిఅన్నారు.జిల్లా కేంద్రంలోని పి.టి.జి.బాలురు గురుకుల పాఠశాల, సాంఘికసంక్షేమగురుకులపాఠశాలలోఏర్పాటుచేసినపరీక్ష కేంద్రాలలో నిర్వహించిన గ్రూప్ 3 పరీక్ష తీరును పరిశీలించారు.ఈసందర్భంగా పరీక్షల నోడల్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన గ్రూప్3పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, జిల్లాలో ఏర్పాటు చేసిన18పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండాఅధికారులసమన్వయంతో చర్యలు తీసుకోవడంజరిగిందనితెలిపారు.ఈ కార్యక్రమంలో పరీక్షలప్రాంతీయ సమన్వయకర్తలక్ష్మీనరసింహ,రూట్ అధికారులు,ముఖ్య పర్యవేక్షకులు తదితరులు పాల్గన్నారు.



# మహారాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టం

- ఎన్నికల నేపథ్యంలో విస్తఅత తనిఖీలు
- నగదు, మద్యంపై ప్రత్యేక నిఘా
- ఈనెల20న జరగనున్న మహారాష్ట్ర

జననినాదంప్రతినిధి,నిర్మల్ 18:ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సరిహద్దుతో పోలీసుల మోహరింపుతో కట్టుదిట్టమైనభద్రతపెంచారు. విస్తఅత తనిఖీలతో పాటు మహారాష్ట్రకు వెళ్లే అటు నుంచి ఇటు వచ్చే వాహనాలపై నిఘా పెంచి ప్రతి వాహనాన్ని జల్లెడ పడుతున్నారు. నగదుమద్యంతరలింపుపై ఫిర్యాదుల నేపథ్యం లోమహారాష్ట్రసరిహద్దులను పోలీసు బగాలతోకట్టుదిట్టం చేసినట్లుఉమ్మడిజిల్లా పోలీసుయంత్రాంగంచెబుతోంది.ఎన్నికలకుమరో రెండు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలఎస్పీలుమంచిర్యాలజిల్లాకుసంబంధించి రామగుండం సీపీ ఆధ్వర్యంలో నిరంతర నిఘా పెంచి తనిఖీలు చేపడుతున్నారు.ఉన్నతాధికారులు స్వయంగా సరిహద్దుల వద్ద తనిఖీలుచేపడుతుండడంతోసరిహద్దు పోలీస్స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు,కిందిస్థాయిపోలీస్సిబ్బందికంటికికునుకులేకుండా పర్యవేక్షణలోనిమగ్నమవుతున్నారు.

### నగదు,మద్యం పై నిఘా..?

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చుట్టూ మహారాష్ట్ర ప్రాంతం ఉన్న నేపథ్యంలో.. తెలంగాణ ప్రాంతం నుంచి మహారాష్ట్రలోకి వెళ్లాలంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించినాలుగు జిల్లాలగుండానే దారులు ఉన్నాయి. నిర్మల్ జిల్లా స్వర్ణ, బిద్రెల్లి, తానూరు,బెల్తారోడా, ఆదిలాబాద్ జిల్లా బోరజ్, బేల, ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, గోయగాం,కాగజ్ నగర్, బెజ్జూర్ మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మీదుగా మహారాష్ట్రకు రహదారులుఉన్నాయి. ఆర్టీసీ తో పాటు ప్రైవేట్వాహనాలు ఈరహదారులగుండానేరాకపోకలు సాగిస్తాయి.తెలంగాణ, మహారాష్ట్ర నడుమఅనేకవ్యాపారసంబంధాలతో పాటుబంధుత్వాలు కూడాఎక్కువగా ఉన్నాయి.ఈనేపథ్యంలోనేమహారాష్ట్ర ఎన్నికలపైతెలంగాణ ప్రభావంవిపరీతంగాకనిపిస్తున్నది. ఈనేపథ్యంలోనేతెలంగాణప్రాంతం నుంచి మహారాష్ట్రలోకి ఎన్నికల్లో డబ్బులు తరలించే అవకాశాలు ఉన్నాయని కేంద్ర ఎన్నికలసంఘానికి సమాచారం అందినట్లు చెబుతున్నారు.అలాగే ఎన్నికలకు ముందు మహారాష్ట్రలో మద్యందుకాణాలు మూసి ఉంచే ఆదేశాలు ఉండడంతో సరిహద్దుల్లో పోలీసు నిఘాభారీగాపెంచారు.మహారాష్ట్రసరిహద్దుల్లో ఉన్న అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు, ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు, పిల్ల దారులను సైతం పోలీసులు విస్తఅతంగా తనిఖీలు చేస్తున్నారు. ఆ దారిన వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తరువాతనే వదిలిపెడుతున్నారు.



తనిఖీల్లో పోలీసు ఉన్నతాధికారులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మీదుగా మహారాష్ట్రలోకి ఉన్నఅంతరాష్ట్ర సరిహద్దులతో పాటు ఇతర రహదారుల వద్ద పో లీసుల తనిఖీలు విస్తఅతంగా పెరిగాయి. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో నగదు మద్యం తెలంగాణ ప్రాంతం నుంచి మహారాష్ట్రకు తరలించే అవకాశాలు ఉన్నాయంటూ ఎన్నికల సం ఘానికి అందిన ఫిర్యాదుల మేంకు పోలీసుల తనిఖీలు విస్తఅ తంగా పెంచారు. స్వయంగా ఆయా జిల్లాల ఎస్పీలు రంగం లోకి దిగి తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు కిందిస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి తనిఖీలను పెంచారు. నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మహారాష్ట్ర సరిహద్దు స్వర్ణ, రామ్ సింగ్ తండా వద్ద తనిఖీల్లో పాల్గన్నారు. ఆదివారం ఆమె రెండు గంటలపాటు అక్కడ తమ సిబ్బందితో వాహనాల తనిఖీలను పరిశీలించారు.ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాసరావు, ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం, మంచిర్యాల జిల్లాకు సంబం ధించి రామగుండం సీపీ శ్రీనివాసులు మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలను సరిహద్దుల వద్ద పోలీసుల మోహరింపు వ్యవహారాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. తె లంగాణ నుంచి మహారాష్ట్రకు వెళ్లే వాహనాల నంబర్లను ఫో టోలు వీడియోలు తీయడంతో పాటు పోలీసులు తమ వద్ద నమోదు చేసుకుంటున్నారు.

## వరి పొలం పూర్తి కోత దశకు వచ్చిన తరువాత మాత్రమే యంత్రాలు వినియోగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



జననినాదం.ఆసిఫాబాద్జిల్లాప్రతినిధి:వరి పొలం పూర్తి కోత దశకు వచ్చిన తర్వాత మాత్రమేయంత్రాలువినియోగించిపంటకోయించాలనిహా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోనిసమీకఅతజిల్లాకలెక్టరేట్భవనసమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతోకలిసివ్యవసాయ,సహకార,గ్రామీణఅభివఅద్ధి,పౌర సరఫరాలశాఖలఅధికారులు,హార్వెస్టర్వాహనాల యజమానులతో ఖరీఫ్ వరి కోతలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి పొలం పూర్తి కోత దశకు వచ్చిన తర్వాత మాత్రమే యంత్రాలను వినియోగించికోయించాలని తెలిపారు. ప్రస్తుతం వరి కోతలు సాగుతున్నందున హార్వెస్టర్ల యజమానులు పంట పూర్తిగా కోతకు వచ్చిన తర్వాత కోయడంద్వారా తేమశాతం,తాలు, గడ్డిలేకుండానాణ్యమైనపంటవచ్చేఅవకాశంఉందని,తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తెలిపారు. రైతు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రానికి వెళ్లి రైతులకు తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటిఅసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందనితెలిపారు.ఈకార్యక్రమంలోసహకారశాఖఅధికారులు బిక్కు రబ్బాని, అదనపుగ్రామీణఅభివఅద్ధిఅధికారి రామకఅష్ణ,వ్యవసాయశాఖ,పౌరసరఫరాలశాఖఅధికారులు, హార్వెస్టర్ల యజమానులు తదితరులు పాల్గన్నారు.

# సర్వే వివరాలు సరిగా నమోదు చేయాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా



జననినాదం,ఆదిలాబాద్18:సామాజిక ఆర్థిక ఉద్యోగఉపాధి రాజకీయ కుల సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర ఇంటింటి సర్వే లో వివరాలను తప్పులు లేకుండా సరిగా నమోదు చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా సర్వే సిబ్బందికి సూచించారు. సోమవారం జైనాథ్ మండల కేంద్రం లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఇంటింటికీ వెళ్లిఎన్యుమారెటర్లు నిర్వహిస్తున్న సర్వే తీరును పరిశీలించి,ఫారంలో కుటుంబ వివరాలను సరిగా పూరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే పై ఇప్పటికే ప్రజల్లో కొంత అపోహ ఉందని అలాంటి అపోహలకు తావు లేకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికి వెళ్లిన క్రమంలో వివరాల సేకరిస్తున్న సందర్భంలో ప్రజలకు సర్వే ఉద్దేశం తోపాటు దీనిపై వస్తున్న అపోహలను నివఅత్తిచేసి,సర్వేకుసహకరించేలా చూడాలని అన్నారు. అదేవిధంగా ప్రజలు తమ సందేహాలనుసర్వేసిబ్బందివద్దవ్యక్తపరుస్తూనేపూర్తి వివరాలుతెలియజేయాలని కోరారు. ఈ సర్వేలోప్రజలఆర్థికస్థితిగతులనుతెలుసుకోవడంతో పాటుఉద్యోగ,పాధి,రాజకీయంగాఅవకాశాలనుఅర్హులైనవారందరికీ అందించేందుకు, సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకుందనిస్పష్టంచేశారు.దీనిపైపూర్తిఅవగాహనలేకకొందరుఅనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, అలాంటి వాటికి తావు లేకుండా తమ సర్వే సిబ్బంది అడిగిన వివరాలను పూర్తిగా వెల్లడించాలని కోరారు.

# గ్రామాల అభివఅద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- ఎమ్మెల్యేగా జితేందర్శివాజీరావ్నుభారీ మెజారిటీతో గెలిపించండి
- వర్ని నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

జననినాదం,వర్ని నియోజకవర్గంమహారాష్ట్ర18:గ్రామాలలో అభివఅద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం వర్ని నియోజకవర్గంలోనిపార్వా,వగార, సావర్గ, సావంగి తదితర గ్రామాల్లో మాజీ మంత్రి శివాజీ మోగే తో కలసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్వ గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూమహారాష్ట్ర అభివఅద్ధి పథంలోముందుకువెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. సబ్బండ వర్గాల ప్రజల హక్కుల కోసంపోరాడే ఏకైక పార్టీ తమదని పేర్కొన్నారు.





మహారాష్ట్ర ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో లో పొందుపర్చిన ప్రతి హామీని 100శాతం అమలు చేసి తీరుతుందన్నారు.పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. బీజేపీ పార్టీని ఓటు అనే ఆయుధం ద్వారా భూస్థాపితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీజేపీ మాటల గారడీ చేస్తోందని, ఇప్పటివరకు గ్రామాలలో సరైన రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించలేదని, దింతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. ప్రజలేవరు బీజేపీకి ఓటు వెయ్యొద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శివాజీ రావ్ మోగే,ఎస్టీ సెల్ చైర్మన్ మరప బావురావ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో7గురు ఎస్ఐల బదిలీలు

జననినాదం,ఆసిఫాబాద్ ప్రతినిధి18:కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో7గురు ఎస్ఐల బదిలీ చేస్తూ రామగుండం కమిషనరేట్ నుంచి సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. లింగపూర్,ఎస్ఐ కే ప్రవీణ్ బెజ్జూర్ క్రైమ్ బ్యాచ్ ఎస్ఐ సీహెచ్ గంగన్న లింగపూర్, బెజ్జూర్ ఎస్ఐ బీ విక్రమ్ హెడ్ క్వార్టర్ వీఆర్ సెక్షన్ కాగజ్ నగర్ రూరల్ ఎస్ఐ డీ మహేందర్ ఈస్గాం ఎస్బీ ఎస్ఐ సందీప్ కుమార్ కాగజ్ నగర్ రూరల్, ఈస్గాం ఎస్ఐ బీ రామన్ హెడ్క్వార్టర్ వీఆర్ సెక్షన్, ఆసిఫాబాద్ సీసీఎస్ ఎస్ఐ




ఈ శ్రీకాంత్ ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి బెనిఫిట్స్ అందేలా చూస్తాం

- సురేష్ కుటుంబానికి అండగా ఉంటాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లాఅధ్యక్షుడుఅబ్దుల్ రహమాన్
- కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



జననినాదం.ఆసిఫాబాద్జిల్లాప్రతినిధి:జర్నలిస్టు సురేష్ కుటుంబానికి అన్ని రకాల బెనిఫిట్స్ అందేలా చూస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. ఇటీవల మఅతి చెందిన జర్నలిస్టు వడ్లూరి సురేష్ కుటుంబానికి సోమవారం పట్టణంలోని వైయస్సార్ కాలనీలో ఆయన నివాసంలో రెండు నెలల సరిపడే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణమీడియాఅకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడవిరాహత్ అలీ,ఐజేయు నాయకులు నగునూరిశేఖర్ సహకారంతోర్నలిస్ట్ సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని, మీడియా అకాడమీ ద్వారా అన్ని రకాల ఫలాలుఆయన కుటుంబ సభ్యులకు అందే విధంగాచూస్తామన్నారు. ఎల్లప్పుడూ టీయూడబ్ల్యూజే సంఘం అండగా ఉ ంటుందనిభరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీమెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజేజిల్లా కోశాధికారి అడపా సతీష్ , సంఘ సభ్యులు హరికఅష్ణ,తారు, మేకల శ్రీనివాస్,సురేష్ చారి,వారణాసి శ్రీనివాస్,రాధాకఅష్ణ చారి,ఎమ్మార్పీఎస్ నాయకుడు వడ్లూరి కఅష్ణ తదితరులు పాల్గన్నారు.

## ప్రతి కుటుంబం మరుగుదొడ్లు కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



జననినాదం.ఆసిఫాబాద్జిల్లాప్రతినిధి:జిల్లాలోని ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అధికారులతో కలిసి ప్రపంచ టాయిలెట్ డే గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనిప్రతికుటుంబంవ్యక్తిగతమరుగుదొడ్డినినిర్మించుకోవాలని, బహిరంగ మ, మూత్ర విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రజా ఆరోగ్యం దఅష్ట్యా ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని కలిగి ఉండాలని, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ లో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా అందరం భాగస్వా మ్యం అవుదామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అలవర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎస్. బి. ఎం. జిల్లా సమన్వయకర్త నజర్ అహ్మద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గన్నారు.

## సర్రాన్ జిన్నింగ్ లో పత్తి కొనుగోలు ప్రారంభం

జననినాదం,జైనూర్,నవంబర్18: మండల కేంద్రంలోని సర్రన్ జిన్నింగులో సోమవారం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని జైనూర్ సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రారంభించారు. మొదటి రోజు పత్తి క్వింటాల్ కు మద్దతు ధర 7521 తో కొనుగోలు ప్రారంభించారు.ఈసందర్భంగా చైర్మన్, సిసిఐ సిపిఓ నరేష్ మాట్లాడుతూ రైతులు పత్తి విక్రయానికితీసుకొ చ్చేముందుపత్తినిఎండఎండబెట్టితీసుకురావాలనితేమ8నుండి 12శాతంఉండాలనివారుకోరారు.ఎక్కువ తేమంటేకొనుగో లుచేయడంజరగదనిరైతులుగమనించాలని వారు కోరారు. ఈ కొనుగోలు ప్రారంభం కార్యక్రమంలోవ్యవసాయశాఖఎడి వెంకట్,సిసిఐ,సిపిఓ నరేష్, మార్కెట్ ఉద్యోగిమధు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంద్రాషేకు,రాజకుమార్జిన్నింగ్యజమాను లు ముబారక్, అబ్దుల్లా, నాయకులు రైతులు పాల్గన్నారు.



జిన్నింగ్ వద్ద పూజాలు న్విహించిన్న అధికారులు



మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం.

జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లుగా నియామకమైన పంద్రా షేకు, లింగు ఆడ రాజ్ కుమార్, ఆడ నీలా బాయి, లను సహకార చైర్మన్ అన్ను పటేల్, సిపిఓ నరేష్ జిన్నింగ్ నిర్వాహకులు అబ్దుల్లా ముబారక్ సెట్ ఏ డి ఏ వెంకట్లు శాలువాలతో సన్మానం చేశారు.

## జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ కు మంత్రి సీతక్క సన్మానం



జన నినాదంజైనూర్,నవంబర్18:జైనూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కుడిమెత విశ్వనాథ్ కు సోమవారం జిల్లా ఇన్చార్జి మంత్రి సితక్క సన్మానించారు. మంత్రి సితక్క మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రపూర్ జిల్లా పర్యటనలో ఉ ండగా జైనూర్ మార్కెట్ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ ను సత్కరించారు.కాంగ్రెస్ పార్టీ రుణపడి ఉంటానని అన్నారు.

# గిరిజనులకు రోడ్లేవి?

### రోడ్డు సౌకర్యం లేని తండాలు 2,162 తప్పని డోలీ కష్టాలు

అమరావతి: గిరిజనులకు కనీస సౌకర్యాల కల్పన దశాబ్దాల తరబడి సాకారం కావడం లేదు. ప్రభుత్వాలు మారినా గిరిజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు. బడ్జెట్లో వేల కోట్లు కేటాయింపుల పేరుతో చూపించినప్పటికీ ఆ నిధులు వారి కోసం కాకుండా ఇతర పథకాలకు మళ్లించడంతో అభివృద్ధి ఫలాలు వీరికి అందని ద్రాక్షగానే మిగిలాయి. ఇప్పటికీ అనేక గిరిజన తండాలు రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలకు నోచుకోలేదు. రాష్ట్రంలో నేటికీ రోడ్డు సౌకర్యం లేని గిరిజన ఆవాసాలు 2,162 ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాల్లో అధికంగా ఉన్నాయి. దీంతో రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక ఆయా తండాల గిరిజనులు తమ అవసరాల కోసం నిత్యం మైళ్ల కొద్దీ దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వారిని ఆస్పత్రికి తరలించడానికి డోలీలే శరణ్యమవుతున్నా యి. ఫలితంగా సరైన సమయంలో వైద్యం అందక గర్భిణులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి.కేటాయింపులు ఘనం

-వ్యయం అంతంతే: గిరిజనుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం ఏ స్థాయిలో వుందో బడ్జెట్లో కేటాయింపులకు, ఖర్చులకు మధ్య ఉన్న అంతరవే తెలియజేస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గిరిజన సంక్షేమశాఖకు అప్పటి ప్రభుత్వం



రూ.4,123.38 కోట్లు బడ్జెట్ అంచనాలు రూపొందిస్తే, వాస్తవంగా ఖర్చు చేసింది కేవలం రూ.2,927.47 కోట్లు మాత్రమే. అంటే రూ.1,195.91 కోట్లు నిధులు దారి మళ్లించారు. గిరిజన సంక్షేమశాఖ బడ్జెట్లో ఆర్ఐడిఎఫ్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించలేదు. ఇది గిరిజనుల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. మరోవైపు పంచాయతీరాజ్ శాఖ నుంచి గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజనలో భాగంగా పిఎం జన్మాన్ కార్యక్రమంలో గత రెండేళ్లుగా ఒక్క రూపాయి కేటాయించకపోడం గమనించాల్సిన విషయం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో రూ.73.02 కోట్లు కేటాయించినప్పటికీ వచ్చే ఐదు నెలల్లో వీటిలో ఏ మేర ఖర్చు చేస్తుందనేది ప్రశ్నార్థకం. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలు అరకొరగానే ఉ న్నాయి. ఇక గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం సంగతి చెప్పనక్కర్లేదు.

# డీఎస్సీ అభ్యర్థులకు బ్యాడ్ న్యూస్



విజయవాడ,: ఆంధ్రప్రదేశ్లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు ఇదో షాకింగ్ న్యూస్ అనే చెప్పవచ్చు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ వర్గీకరణ ఈ నోటిఫికేషన్ నుంచే అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ఫైల్పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే ప్రక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. వీలైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు సభలో ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు.

## మంగళగిరిలో లేడీ అఘోరి హల్చల్

మంగళగిరి (గుంటూరు) : మంగళగిరి పట్టణంలో సోమవారం ఉదయం లేడీ అగోరి హల్చల్ చేసింది. ఆటోనగర్ లోని ఆల్ స్టార్ కార్ వాష్ కు ఆమె కారు సర్వీసింగ్ చేసుకోవడానికి వచ్చింది. సర్వీస్ అయిపోయి వెళ్లే సమయంలో ఒక విలేకరి ఫోటోలు తీస్తుండగా, అతనిపై స్టీల్ రాడుతో దాడి చేసింది. సర్వీసింగ్ చేసిన యువకుడి మీద కూడా దాడి చేసింది. అక్కడ కారు వదిలేసి నడుచుకుంటూ బైపాస్ రోడ్ లోని జనసేన రాష్ట్ర కార్యాలయం వద్ద హైవే రోడ్డుపై బైఠాయించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ను కలవాలని డిమాండ్ చేసింది. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. పట్టణ సిఐ వినోద్ కుమార్ పై దాడికి అఘోరి ప్రయత్నించింది.

# కులగణనలో గోప్యమెంత



కరీంనగర్. : తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు సమగ్ర కులగణనను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రం లోని 1.17 కోట్లకు పైగా ఇళ్లను గుర్తించి మొదటి దశలో వాటికి స్టిక్కర్లు అంటించారు. రెండో దశలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. మొత్తం 8 పేజీల్లో 56 అంశాల కు సంబంధించి 75 ప్రశ్నల ద్వారా సమాచారం సేకరిస్తున్నారు. అయితే ఇందులో ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య ఇలా అన్ని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. ఆస్తి వివరాలు అందులో స్థిరాస్తులు, చరాస్తులు, అప్పులు, ఒకవేళ రాజకీయ నేపథ్యం ఉంటే ఎటువంటి నేపథ్యం, విద్యార్హతలు ,కులం ,మతం ,మాతృభష ఇలా మొత్తం సమాచారం సేకరిస్తున్నారు. ఓ రకంగా చెప్పాలంటే మీకు సంబంధించిన ప్రతి సమాచారం ప్రభుత్వం సేకరిస్తుంది. బ్యాంక్ అకౌంట్, పాస్బుక్ ఉందా లేదా ఇలాంటి సమాచారం కూడా ప్రభుత్వం సేకరిస్తుంది. అందుకే ప్రజలకు తామిచ్చే సమాచారంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమాచారం సేకరించిన తర్వాత ప్రభుత్వం నుంచి తమకు వచ్చే పథకాలు కొన్నింటిని తీసేస్తారనే అపోహలు ఉన్నాయి. అంతేకాకుండా సమాచారం వివిధ దశల్లో ప్రభుత్వానికి చేరుతుంది కాబట్టి గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే ఎన్యుమరేటర్లు గా ప్రభుత్వ సిబ్బంది సమాచారం సేకరిస్తున్నారు. ఈ సమాచారం అంత ప్రభుత్వం వద్దకు చేరిన తర్వాత దీన్ని కంప్యూటర్లో భద్రపరుస్తారు.75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం అంతా కూడా కేవలం కోడ్ రూపంలో మాత్రమే నమోదు చేస్తున్నామని ప్రభుత్వం పదేపదే చెబుతోంది. ఉదాహరణకు మీకు స్థిర చరాస్తులు ఉన్నాయా అనే కాలంలో ఉన్నాయి అంటే ఒక కోడ్ లేవు అంటే ఇంకో కోడ్ తో నమోదు చేస్తున్నారు. అంతే తప్పితే స్థిరాస్తులు చరాస్తులు పూర్తి వివరాలు సేకరించట్లేదు. బ్యాంక్ ఎకౌంట్ కు సంబంధించిన వివరాల కాలంలో బ్యాంక్ అకౌంట్ ఉందా లేదా అని మాత్రమే కోడ్ రూపంలో నమోదు చేస్తున్నారు తప్పితే బ్యాంక్ అకౌంట్ వివరాలు అడగటం లేదు.చాలామందికి తాను ఇచ్చే ఆధార్ నెంబర్ భద్రతపై అనేక అనుమానాలు ఉన్నాయి. దానికి కూడా ప్రభుత్వం సమాధానం చెప్పింది. ఆధార్ అనేది కేవలం ఆప్షనల్ మాత్రమే. ఆధార్ నెంబర్ కచ్చితంగా ఇవ్వాల్సిన అవసరం లేదు కానీ ఆధార్ నెంబర్ ఉంటే ప్రభుత్వ పథకాలు అందించేందుకు సులువుగా ఉంటుంది. ఒకవేళ ఎవరికైనా ఆధార్ నెంబర్ ఇవ్వటం ఇష్టం లేకపోతే ఏన్యుమరేటర్లు తీసుకోరు. సమాచార సేకరణలో ప్రజలు ఏ సమాచారాన్ని చెబితే ఆ సమాచారం మాత్రమే నమోదు చేస్తున్నామని మంత్రులు పదేపదే చెబుతున్నారు. సమాచారం సేకరించేటప్పుడు ఎన్యుమేటర్లు ఎవరూ కూడా పౌరులను సమాచారం కోసం బలవంత పెట్టరని ప్రభుత్వం స్పష్టం చేసింది.సమాచారం సేకరించే ప్రతి దశలో గోప్యత తో పాటు సమాచార భద్రత ఉండేలా సమాచారం సేకరించేటప్పుడు కేవలం ఉంది లేదు అనే సమాచారాన్ని కోడ్ రూపంలో మాత్రమే సేకరిస్తున్నామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నారు. ఈ డేటా ప్రభుత్వానికి చేరిన తర్వాత దాన్ని డిజిటలైజ్ చేసి కంప్యూటర్లో భద్రపరుస్తామని ఆ సమాచారాన్ని యాక్సిస్ చేసే అవకాశం ప్రభుత్వంలో కేవలం ఒకరు లేదా ఇద్దరికీ మాత్రమే ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.. కాబట్టి పౌరులకు ఎటువంటి సందేహాలు లేకుండా తమ సమాచారాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం వద్ద పూర్తి సమాచారం ఉంటే భవిష్యత్తులో నూతన పథకాలను రూపకల్పన చేసేందుకు, సరైన అర్హులను గుర్తించేందుకు, అమలు చేసేందుకు, పారదర్శకత పాటించేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. రోడ్డు పక్కన కులగణన ఫారంలు: తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. అయితే అధికారుల వద్ద ఉండాల్సిన సమగ్ర సర్వే దరఖాస్తు ఫారాలు రహదారి పక్కన దర్శనమిచ్చాయి. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు తాము చేపట్టామని చెప్పిన సర్వేకు సంబంధించిన ఫారాలు రోడ్డు పక్కన కుప్పలుగా కనిపించడంతో వాటి ఫొటోలు, వీడియోలు సోషల్మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దరఖాస్తు ఫారాలు మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 44వ జాతీయ రహదారిపై కనిపించాయి. పేదలకు, అన్ని వర్గాలకు మేలు చేయడం కోసమే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే మొదలుపెట్టింది. కానీ సమగ్ర సర్వే ఫారాలు రోడ్డు పక్కన కుప్పలుగా కనిపించడంతో అంతా షాకయ్యారు. సమాచారం అందుకున్న మేడ్చల్ మునిసిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి వెంటనే అక్కడికి చేరుకుని దరఖాస్తులు పరిశీలించారు. తమ సిబ్బందితో కలిసి సమగ్ర కుటుంబ సర్వే దరఖాస్తులను కారులో అక్కడి నుంచి ఆఫీసుకు తరలించినట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో రాష్ట్రంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించింది ప్రభుత్వం. ప్రజలకు ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులు జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్ల పక్కన దర్శనమివ్వడం తెలిసిందే. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉ ంచుతామని చెప్పిన నేతలు.ఇలా రోడ్లపై ఎలా పడేస్తారని అప్పట్లోనే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు ఫారాలను అన్ లైన్ లో అప్లోడ్ చేసేందుకు తీసుకెళ్తుండగా పొరపాటుగా రోడ్డుపై పడిపోయి ఉంటాయని అధికారులు వివరణ ఇచ్చుకున్నారు. తాజాగా సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు మేడ్చల్ జిల్లాలో రహదారి పక్కన పడేసినట్లు స్థానికులు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమాచారంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడుతున్నారు. తెలంగాణలో తాము ప్రభుత్వం ఏర్పాటు చేస్తే కచ్చితంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. నిజామాబాద్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ సైతం ఇదే విషయాన్ని హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం తాము సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి, అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. అందులో భాగంగా తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు పలుమార్లు వెల్లడించారు. సమగ్ర సర్వే కాదని, అది బోగస్ సర్వే అని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఆరు గ్యారంటీలు, రైతులకు రైతు బంధు, రైతు భరోసా నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ సర్కార్ కాలయాపన చేస్తుందని ఆరోపిస్తున్నారు.

# నల్గొండ జిల్లాల్లో ర్యాగింగ్ కలకలం



నల్గొండ, : ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా.. ర్యాగింగ్ భూతానికి మాత్రం చెక్ పడడం లేదు. ఏదో ఒక చోట వెలుగు చూస్తూనే ఉంటుంది. ముఖ్యంగా మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఈ ర్యాగింగ్ భూతం విద్యార్థులను వెంటాడుతోంది. తాజాగా నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది. నల్లగొండ జిల్లాప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అనుబంధంగా 2019లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రతి ఏటా 150 మంది విద్యార్థులు చేరుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నల్లగొండ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ భూతం కలకలం సృష్టించింది. మెడికల్ కాలేజీలో చదువుతున్న కేరళ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు.. తాము చెప్పిన పనులు చేయాలంటూ వేధించి ర్యాగింగ్ కు పాల్పడ్డారని కాలేజీ ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేశారు. 15 రోజుల క్రితం జరిగిన ఈ ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపల్ విచారణకు ఆదేశించారు. విచారణ చేపట్టిన యాంటీ ర్యాగింగ్ కమిటీ జూనియర్ డాక్టర్, ముగ్గురు వైద్య విద్యార్థులు మద్యం మత్తులో ర్యాగింగ్ చేశారంటూ జిల్లా కలెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు నివేదిక ఇచ్చింది. దీంతో ర్యాగింగ్ కు పాల్పడిన 2020 బ్యాచికి చెందిన ఇద్దరు వైద్య విద్యార్థు లను ఆరు నెలలు, 2023 బ్యాచ్ కు చెందిన విద్యార్థికి నెల, జూనియర్ డాక్టర్ ను మూడు నెలలు సస్పెండ్ చేసినట్లు తెలిసింద్లి,

## బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

### జిల్లా కలెక్టరేట్ ఏఓ వినతి

జననినాదం,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: ప్రతినిధి18: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ డివైఫ్ఐ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని జిల్లా కలెక్టరేట్ ఏఓ మధుకర్ భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శ ఛాప్లె.సాయి రాష్ట నాయకులు.రమేష్. కేవిపియస్ జిల్లా కార్యదర్శి.దుర్గం.దినకర్. డివైఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం. టికనంద్ ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహాకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల మంది గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం.25 వేలమంది చదువుకుంటున్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించలేదు. ప్రస్తుతం



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల తమ చదువులు నష్టపోతున్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి ,భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 175 కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించాలని కోరారు.

## రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెయ్యాలి

### తెలంగాణ రైతు సంఘ
### జిల్లా ప్రధాన కార్యదర్శి గర్వందుల రమేష్

**జననినాదం,జగిత్యాల జిల్లా నవంబర్ 18:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా రైతు సంఘము నాయకులు గర్వందుల రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సుమారు 65 లక్షల ఎకరాలకు వరి పంటను సాగు చేసే రైతాంగం వున్నారు ఈ ఖరీఫ్ సీజన్ లో వేసిన పంట చేతికొచ్చి రైతులు ఎన్నో ఆశలతో కొనుగోలు కేంద్రాల్లో ఉంచారు కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన నెలల తరబడి కొనుగోలు కోసం ఎదిరి చూస్తున్న నేటికీ రైతులకు నిరాశే ఎదురవుతుందని అన్నారు.ప్రభుత్వం పేరుకు మాత్రమే కోనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని తెలిపారు. తేమ,తాలు,తూకంలో మోసలు ఇవి చాలదనట్టుగా తరుగు,గోనె సంచి పేరుతో క్వింటల్ ధాన్యానికి 3కిలోల కటింగ్ విదిస్తుందన్నారు. ఈ లెక్కన తెలంగాణ లో కొన్ని లక్షల క్వింటల్ల పండించే రైతుల శ్రమను అప్పనంగా దోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మొన్నటికి మొన్న స్వయంగా జిల్లా కలెక్టర్ గారే చెప్పారని రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్ళలో ఎలాంటి అవకతవకలు జరిగితే చూస్తూ సహించమని కఠిన చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం రాలేదని కోనుగోలు కేంద్రాలు దోపిడీ దళారుల కేంద్రంగా మారిందని విమర్శించారు.సవాలక్ష కారణాలతో రైతులా ఉసురుతీస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యనికి క్వింటలుకు రు:500 బోనస్ ఇస్తాము అనీ ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని, పూర్తిగా రైతు రుణమాఫీ చేసి రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా అధ్యక్షులు మల్యాల సురేష్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయం



సాగు కోసం తెచ్చిన అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్బడుతుంటే మరో వైపు అప్పులు ఇచ్చిన వారు ఇదే ఆసరా చేసుకొని అక్రమ వ్యాపారనీకి తెరలేపుతున్నారని అన్నారు.కేవలం క్వింటాలుకు రు:1700 నుండి మద్దతు ధర లోపే రైతుల వద్ద దోచుకుంటున్నారు. రైతులు అరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండిస్తే చేతికొచ్చిన వరి పంటను ప్రభుత్వం చిన్న చిన్న కారణలతో నెలల తరబడి పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేస్తున్న కారణంగా అకాల వర్షలు పడి రైతులు నిండా మునుగుతున్నారని అన్నారు.ఈ క్రమంలో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా కల్లాల్లో సిద్ధంగా ఉన్న పంటను తక్షణమే కొనుగోలు చేయాలనీ అన్నీ రకరకాల దొడ్డు వడ్లకు రు :500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు సిరికొండ చంద్రయ్య, జిల్లా నాయకులు బొర్రా శేఖర్, యం డి రఫిక్ పలువురు రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా బస్ స్టాండ్ నిర్వహణ..



ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ఇది పూర్తిగా ప్రైవేట్ వాహాలను పార్కింగ్ ప్లేస్ మారింది. దీంతో బస్ స్టాండ్ లో ప్రజలు కుర్చోవాలంటే లేదా బస్ స్టాండ్ నుండి రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్ స్టాండ్ లోని మొదటి గేటు నుండో లేదా రెండవ గేటు నుండో ప్రైవేట్ వాహనాలు బస్ స్టాండ్ లోకి వస్తాయో తిలియని దుస్థితి నెలకొంది. అదే విధంగా లక్షల రూపాయలను ప్రభుత్వం వెచ్చించి బస్ స్టాండ్ నిర్మాణం జరుపగా అందులో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ పూర్తిగా ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో మూతపడింది. గతంలో ఆర్టీసీ అధికారులు దుకాణాల నిర్వహణ కోసం టెండర్ పిలువగా ఓ వ్యక్తి టెండర్ ద్వారా దుకాణాలను తీసుకుని కొద్ది రోజుల పాటు నడిపించాడు. దుకాణాల కరెంట్ బిల్లు వాడుకున్నదానికంటే ఎక్కువగా బిల్లు రావడంతో దుకాణం నిర్వహణ పై చేతులెత్తి వేశాడు. దీంతో సుమారుగా గత ఆరు నెలలుగా దుకాణాలు మూతపడ్డాయి. అప్పట్లోనే ఇక్కడి బస్ స్టాండ్ లో పార్కింగ్ స్థలం ఏర్పాటు కోసం షెడ్ల నిర్మాణం చేస్తామని, అనంతరం టెండర్ పిలుస్తామని అధికారులు పరిశీలించారు. అదేవిధంగా క్లీన్ అండ్ గ్రీన్ టెండర్ ద్వారా బస్ స్టాండ్ నిర్వహణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ మరుగుదొడ్లకు సాయంత్రం అయిందంటే వాటికి తాళాలు వేస్తున్నారని, దీంతో గత్యంతరం లేక బస్ స్టాండ్ వెనుక గల ఖాళీ ప్రదేశంలో ప్రయాణికులు మల మూత్ర విసర్జన చేస్తున్నారు. రాత్రిపూట బస్ స్టాండ్ లో లైట్ లు సరిగ్గా వెలగక పోవడంతో నైట్ హాల్ట్ బస్ కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు చీకటి పూట అనేక ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా బస్ స్టాండ్ లో కంట్రోలర్ లేకపోవడంతో ఏ బస్ ఏ సమయానికి వస్తుందో తెలుసుకోవడం కష్టంగా మారిందని, వెంటనే సిరిసిల్ల డిపో మేనేజర్ స్పందించి ఎల్లారెడ్డి పేట బస్ స్టాండ్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# కదంతొక్కిన ఆశావర్కర్లు




విశాఖ కలెక్టరేట్ : ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ .. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లందరూ కదంతొక్కారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాలోని ఆశాలు ధర్నాలు చేపట్టారు. నేటి ఉదయం విశాఖ జిల్లా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ఆశాలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి బి.జగన్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి.మణి మాట్లాడు తూ... చంద్రబాబు నాయుడి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి 9 న రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ తో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలన్నారు. వాటికి సంబంధించిన జివోలను, సర్క్యులర్లను, ఇంతవరకు విడుదల చేయలేదని ఈ నాటికి 9 నెలలు కావస్తున్నా ఫైలు ఫైనాన్స్ సెక్షన్ లో ఉందని, అధికారులు కాళ్లు అరిగిపోయేటట్లు తిప్పుతున్నారన్నారని ధ్వజమెత్తారు. ఏ ఒక్క పని జరగలేదన్నారు. వేతనాలు పెరగలేదన్నారు. రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకి పెంచుతామని ఇచ్చిన హామీ నెరవేరలేదని, మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తామన్నది కూడా పట్టించుకోలేదని, గ్రూపు ఇన్సూరెన్స్ చేయిస్తాం అన్నది కూడా పట్టించుకోలేదని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామన్నది కూడా పట్టించుకోలేదని తెలిపి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమతో చేసుకున్న ఏ ఒప్పందమూ ఇప్పటివరకు అమలు కాకపోవడంతో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహించామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ సమావేశాల్లో కూడా కనీసం ఆశా వర్కర్స్ గురించి ప్రస్తావించకపోవడం చాలా ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.పద్మ, వి.మేరీ, కోశాధికారి వై.సీతారత్నం, జిల్లా నాయకులు సన్యాసి పైడమ్మ, రవణమ్మ, సరోజిని, లక్ష్మి, విజయలక్ష్మి, దయానా, సుజాత, సరస్వతి, శ్యామల, రేణుక, లీలారాణి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 న దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపు




పెద్దపల్లి ప్రతినిధి: ఈ నెల 26న జరిగే దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 26న దేశవ్యాప్త నిరసన కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సంయుక్త సమావేశాన్ని పట్టణంలోని శాంతినగర్ లోగల సిఐటియు ఆఫీసులో ఎరవెల్లి ముత్యంరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు ప్రతిఘటనగా దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయని, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తున్నదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాలు చేస్తుందని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు చేయడం లేదని, గత బడ్జెట్లో పన్నుల విధానంలో తెచ్చిన మార్పుల మూలంగా నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందకుండా పోయిందని, నిరుద్యోగం తీవ్రతరం అవుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటు చేయడం మూలంగా ఉపాధి తగ్గి, రిజర్వేషన్లు ఎగిరిపోతున్నాయని, సామాజిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ఈ సమస్యలన్నిం టికీ మూలమైన కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్, మతోన్మాద అనుకూల విధానాలు మార్చుకోవాలని డిమాండ్ చేస్తూ జరిగే పోరాటంలో జిల్లాలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, అశోక్, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి భీమన్న, నాయకులు సిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణపురం,నేలకొండపల్లి లోని పత్తి కొనుగోలు కేంద్రాలని సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం : ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించారు. అదేవిధంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ సందర్శించి దాన్యం, పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముదిగొండ



ఇన్స్పెక్టర్ మురళీ,నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

## జూనియర్ విద్యార్థిని ర్యాగింగ్ చేసిన సీనియర్లు

### మూడుగంటలపాటు నిలబెట్టిన వైనం..



గాంధీనగర్, : గుజరాత్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుం ది. సీనియర్ల ర్యాగింగ్కు ఓ వైద్య విద్యార్థి బలయ్యాడు. పటాన్లోని ధర్పూర్లో గల జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అనిల్ మథానియా అనే విద్యార్థి జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే, శనివారం రాత్రి ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో సీరియర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాగింగ్కు పాల్పడ్డారు. ర్యాగింగ్లో భాగంగా అనిల్ను సీనియర్లు దాదాపు మూడు గంటల పాటు నిలబెట్టారు. దీంతో అనిల్ ఒక్కసారిగా అపస్మారకస్థితిలోకి చేరుకుని కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు వెంటనే అతిన్ని ఆసుపత్రికి తరలించినా ఫలితం లేదు. చికిత్స పొందుతూ అనిల్ ప్రాణాలు కోల్పోయాడు. ఘటన అనంతరం సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ వల్లే అనిల్ మరణించాడంటూ అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ర్యాగింగ్కు పాల్పడిన సీనియర్ విద్యార్థులపై మేనేజ్మెంట్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సదరు విద్యార్థులను హాస్టల్, కళాశాల నుంచి సస్పెండ్ చేసినట్లు మెడికల్ వైద్య కళాశాల అధికారులు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ర్యాగింగ్కు పాల్పడిన విద్యార్థులపై ఈ చర్యలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem
(Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.